## క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు




# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 22 జూన్, 2025 | పేజీలు : 08


## 28.77 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: వన మహోత్సవం 2025 కార్యక్రమానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో వన మహోత్సవ ఏర్పాట్లుపై అటవీ, డిఆర్డిఓ, వ్యవసాయ, ఉద్యాన, మున్సిపల్, పోలీస్, కెటిపిపి, సింగరేణి తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వన మహోత్సవంలో 28.77 లక్షల మొక్కలు నాటేందుకు శాఖలకు, పరిశ్రమలకు లక్ష్యాన్ని కేటాయించామని లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాల వారీగా నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలను అధికారులు పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మొక్కల కొరత లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు నర్సరీల స్థితిగతులను పరిశీలించి అవసరమైన మొక్కల సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో ఈ వన మహోత్సవాన్ని

తరువాయి 2లో

## డయేరియాపై అవగాహన సదస్సులు



వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో డయేరియా పై అవగాహన సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో శనివారం స్టాప్ డయేరియా కార్యక్రమం పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి

తరువాయి 2లో

## ప్రభుత్వ పట్టాలకు ప్రైవేటు రిజిస్ట్రేషన్లు...

### బీడీ కార్మికుల ప్లాట్లకు అక్రమ రిజిస్ట్రేషన్లు.... అధికారుల నిర్లక్ష్యం.. అక్రమార్కులకి వరంగా మారిన వైనం... నిందితుడిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

ప్రజాపక్షం/ రామాయంపేట: ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా భూములకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్న అక్రమార్కులకి అధికారుల నిర్లక్ష్యం వరంగా మారగా కార్మికులకు మాత్రం కన్నీరు తెప్పిస్తుంది. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గత కొన్నేళ్లుగా ఈతతంగం జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బీడీ కార్మికుల ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్‌పై ప్రజాపక్షం అందిస్తున్న ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళ్తే...... స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి హయాంలో అప్పటి ప్రభుత్వం ఖాళీ స్థలం ఉంటే ఇంటి నిర్మాణం చేయించి ఇస్తామని ప్రకటించడంతో కార్మికులకు ఇల్లు లేని కొరత తీరుతుందని తమ కళ సాకారం అవుతుందనే ఆశతో పట్టణానికి చెందిన శీలం సిద్దారెడ్డి అనే వ్యక్తి వద్ద సర్వే నంబర్ 1597లో రెండు ఎకరాల భూమిని 50మంది బీడీకార్మికులు కొనుగోలు చేశారు. అట్టి భూమికి రామాయంపేట తహశీల్దార్ కార్యాలయం నుండి



తరువాయి 2లో

### నా దృష్టికి రాలేదు...విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..తహశీల్దార్ రజనికుమారి



ప్రభుత్వ పట్టాలకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్న విషయంపై స్థానిక తహశీల్దార్ రజనికుమారిని వివరణ కోరగా గతంలో జరిగిన విషయం తనకు తెలియదని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ప్రజాపక్షం ప్రతినిధితో తెలిపారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రజాపక్షం/హనుమకొండ : భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ఒక గొప్ప వరమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వేయి స్తంభాల ఆలయంలో ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ డే లో స్థానిక శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగ డే సందర్భంగా నిర్వహించిన యోగ అభ్యాసన కార్యక్రమంలో భాగంగా ఎంపీ డా.కడియం కావ్య యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అన్నారు. యోగాతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా ద్వారా శరీరంలోని ప్రతి అవయవానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఐక్యరాజ్యసమితిలో 177 దేశాల మద్దతు నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఆయుష్ డిపార్ట్మెంట్ వారు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం మరియు ఆరోగ్యం కోసం యోగాను ప్రోత్సహించాలన్నారు. కొన్ని యోగా సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య జీవనానికి యోగా దోహదం

కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :ఆరోగ్యకర జీవనయానానికి యోగ ఎంతో ఉపయోగకరమని, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, ఆయుష్మ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం యోగా ఫర్ వన్ ఎర్త్ ... వన్ హెల్త్ థీమ్ చేపట్టి నట్లు తెలిపారు. శరీరాన్ని యోగా ద్వారా శుద్ధి చేసి, మంచిని ఆచరిస్తూ, మంచి ఆలోచనలతో అమూల్యమైన ఫలితాలను సాధించేందుకు దివ్యమైన ఆయుధంగా యోగా ఉపయోగపడుతుందని అన్నారు. యోగా సాధన ద్వారా మనస్సు అలజడి లేకుండా నిర్మలంగా ప్రశాంతంగా ఉంటుందని, తద్వారా వచ్చే ఆలోచనలతో మరింత ప్రభావవంతంగా ప్రజలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆయుష్మ వైద్యులు డా॥ తనూజా రాణి, డిపిఓ వీర భద్రయ్య, డిఎస్పీ సంపత్ రావు, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి









**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** మూడు దశల్లో ముల్కి, జై తెలంగాణ, మలిదశ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని తెలంగాణ ఏర్పాటును చూడకుండానే కన్నుమూసిన ఆచార్య జయశంకర్ ఒక చారిత్రక పురుషుడు అని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లేశ్వర్ అన్నారు. శనివారం కేయూ జంక్షన్‌లో ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా సారు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాస్ రాష్ట్ర కార్యద ర్శి డాక్టర్ చందా మల్లయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు, పోశాల రాజకుమార్ గౌడ్ మోతే చిరంజీవి, ప్రనూప్ పు తదితరులు పాల్గొన్నారు.

**ములుగు ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమానికి ఆదర్శంగా నిలిచిన మహానేత ప్రొఫెసర్ కె జయశంకర్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని వెంకటాపూర్ మండల టి ఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోవిందనాయక్ హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గై అశోక్, చంటి, భద్రయ్య, మాజీ ఎంపిటిసిలు దగ్గు ప్రభాకర్ రావు, గాజుల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ రామిల్ల రాజేందర్, మాజీ సర్పంచ్ సాదా యాదగిరి, గడ్డ మీద దేవేందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పాష, మండల కార్మిక శాఖ అధ్యక్షులు మహేందర్, లోకుల రవి, ఎస్టి ఫోరం మండలాధ్యక్షుడు జరుకుల రమేష్, కార్యకర్తలు శెట్టి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

**ఖానాపూర్:** తెలంగాణ ఉద్యమ సిద్దాంత కర్త ఆచార్య జయశంకర్‌ను తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బిఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కోరే సుధాకర్, బుస అశోక్, మచ్చిక అశోక్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, అబోత్ అశోక్, కోరే రాము, విజయ్, రాజ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కోత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వుగుకలు గూడూరు మండల కేంద్రంలో టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి జయశంకర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి అర్రె విరన్న నూకల సురేందర్ కట్టార్ సింగ్ బోడ ఎల్లయ్య శ్రీహరి రాములు లకావత్ రామచందర్ తదితరులు పాల్గోన్నారు.

**ఖిలా వరంగల్ :**తెలంగాణ సిద్ధాంతకర్త కీ.శే.ప్రో. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం హనుమకొండలోని ఏకశిలా పార్కు లో గల ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డా॥ బండా ప్రకాష్‌తో కలిసి బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి :** తెలంగాణ ఉధ్యమ సిద్ధంత కర్త ప్రొపెసర్ కొత్తపెల్లి జయశంకర్‌వర్ధంతి వేడుకను బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయ అవరణలో ఘనంగా నిర్వహించారు. శనివారం బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి నేతృత్వంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ ,మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

**మంగపేట:**మండలంలో శనివారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ములుగు జిల్లా అధ్యక్షులు మురారి భిక్షపతి సూచనల మేరకు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రో జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి దాత వర్ధంతి సందర్భంగా మంగపేట మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గాదె శ్రీనివాస చారి పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో సమీకృతమై జయశంకర్ జీవితం రాష్ట్ర సాధన కొరకు వీరి నిర్దేశికత్వం అకుంఠిత దీక్షపై గల జ్ఞాపకాలను పునచ్చరణ చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ నేటి తెలంగాణ సమాజానికి స్ఫూర్తి దాయకమని స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు అన్నారు. జయశంకర్ సార్ 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన జన్మస్థలం అక్కంపేట గ్రామంలో కృష్ణంరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ ఎంపీపీ గోపు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ ఎనక తాళ్ల విజయ అంశాలు, ఆత్మకూరు మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిలువేరు బిక్షపతి ,మాజీ వార్డ్ నెంబర్లు, ఓదెల రవీందర్ తదితరులు నివాళులు అర్పించినారు.

## డయేరియాపై అవగాహనసదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకొని డయేరియా వ్యాధికి గురికాకుండా ఉండాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో 78840 ఐదు సంవత్సరాలలోపు మంది పిల్లలు ఉన్నారని, కాబట్టి ప్రతి శిశువుకు ఈ క్రింది లక్షణాలు తీవ్రనీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, అస్వస్థత, మగతగా ఉండడం, జ్వరము ఉన్నట్లయితే వారికి ఓఆర్‌ఎస్ ద్రావణంతో పాటు జింక్ టాబ్లెట్లు లేదా సిరప్ ఇస్తామని తెలిపినారు. జిల్లాలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు రెండు లక్షలు, జింక్ టాబ్లెట్లు 25000, జింక్ సిరప్ బాటిల్స్ 2350 అందుబాటులో ఉన్నాయనానరు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఓఆర్‌ఎస్ తయారు చేయు విధానము, జింకు తీసుకునే విధానంను గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తెలిపాలన్నారు. ప్రజలకు నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సాధారణంగా వర్షాకాలంలో కలుషితమైన నీరు, కలుషితమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన, ఈగల వలన ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎండి హెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సిపాలిటీ ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్, సిడబ్ల్యూఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సుజన్ తేజ, డిఆర్‌డి సూపరింటెండెంట్ భవాని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలం అఖినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ లో శనివారం ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అఖినేపల్లి మల్లారం పంచాయతీకి గాను 13 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు లబ్ధిదారులు ప్రభుత్వానికి మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం క్రింద ఒక ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ పథకం దేశానికి ఆదర్శప్రాయమని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి కి 3500 ఇళ్ల మంజూరు అవ్వగా పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిషు శాఖ మంత్రి అదనంగా మరో 1500 ఇల్లులు మన నియోజకవర్గానికి అందచేశారు అని వారు అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎవరు అధైర్య పడవద్దు అని విడతలవారీగా అందజేస్తామని తెలియపరిచారు. అలాగే మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, నాలుగు దఫాలుగా నిధులు అందజేస్తామని, లబ్ధిదారులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్. మైనుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలక్రిష్ణ, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు చెట్టుపల్లి రాజు, పూలమ్మ చెట్టుపల్లి సాంబశివ రావు, రవి, తిరుపతి రావు, నర్సింహారావు, ఈశ్వర్, పాపయ్య పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** డ్రగ్స్‌కు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. యాంటి డ్రగ్ వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టిజినాబ్ హైధరాబాద్ వారి ఆధ్వర్యంలో వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యాలయంలో డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ పిల్లలందరినీ యాంటీ డ్రగ్ సోల్జర్‌గా ఎన్రోల్ చేయించడం జరిగిందని, ప్రతి ఒక్కరు డ్రగ్స్ గురించి అవగాహన కలిలించుకోవడంతోపాటు ఇతరులు కూడా దానికి బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి పవన్‌కుమార్, సిద్దార్థ విద్యాలయ ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**మంగపేట:**మండలంలో ఎస్.ఐ.టి వి అర్ సూరి ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్నెస్ వీక్ లో భాగంగా శనివారం రోజు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులతో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడీ వ్యవస్థ పై పని చేసె శరీర అవయవాలతో పాటు మెదడు పై ప్రభావం చూపిస్తాయని దాని వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు ఎండిపిఎస్ ఆక్ట్ 1985 ప్రకారం డ్రగ్స్ కలిగి వుండడం, తినడం, అమ్మడం నేరం. డ్రగ్స్ గురించి కానీ, వాడుతున్న వారి వివరాలు కానీ పోలీసు వారికి తెలియజేస్తే మంచి రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందని మరియు డ్రగ్స్ పై ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కన్నాయపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో కొత్తగా చేరిన పిల్లలకు శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేయగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలతో వారు అక్షరాభ్యాసం చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్‌కుమార్, రవి, లక్ష్మారెడ్డి, కుమార్, ఉపేందర్, అనిల్, నర్సింగరావు, కుమార్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పట్టాలకు ప్రైవేటు రిజిస్ట్రేషన్లు...

(మొదటి పేజీ తరువాయి)

పట్టా సర్టిఫికెట్లు పొందారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అమ్మిన భూమిని రికార్డుల్లో నుండి తొలగించలేదు. తర్వాత కొద్ది రోజులకు విక్రయదారుడి కుమారుడు శీలం సుభాష్ రెడ్డి కన్ను బీడి కార్మికుల ప్లాట్లపై పడింది. డబ్బులతో అందరిని బెదిరిస్తూ కొంతమంది తన అనుచరులతో కలిసి కాలనీ అభివృద్ది కోసం అంగన్‌వాడీ భవనం, వాటర్‌ట్యాంకు తదితర అవసరాల కోసం ఉంచిన మిగులు భూమిని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. అప్పట్లో అతనిపై బీడీ కార్మికులు పోలీసులకు సైతం పిర్యాదు చేసినా న్యాయం జరుగలేదన్నారు. బీడి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ తనపై పట్టా ఉందని మీకు ఎలాంటి హక్కులు లేవని భయబ్రాంతులకు గురిచేయడంతో దిక్కుతోచని స్థితిలో అతను చెప్పిన విదంగా లక్షలాది రూపాయలు చెలిస్తూ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. లేదంటే అట్టి ప్లాటు మీకు దక్కందంటు బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకే మళ్లీ రిజిస్ట్రేషన్ చేస్తుండడం అతనికే చెల్లింది. అధికారులు చేసిన తప్పులకు తాము బలిఅవుతున్నామని కార్మికులు మనోవేదనకు గురవుతున్నారు. రికార్డులు సరి చేయడంలో రెవెన్యూ అధికారులు విఫలం కాగా రిజిస్ట్రేషన్‌లో నిఘా లోపం కొట్టచ్చినట్లు కనబడుతుంది. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ లావాదేవీలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కుడికి ఆస్థులు...కార్మికులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఇదే విషయమై గతంలో పిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## 28.77 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సాహభరితంగా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఖాళీ స్థలాలు గుర్తించి మొక్కలు నాటాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు లెక్కలు పక్కాగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాల కృష్ణ, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఉద్యాన వన శాకాధికారి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**యోగాతోనే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అని సింగరేణి జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సింగరేణి ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్ట్మెంట్ లోని ఉద్యోగులతో కలిసి స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సేవా అధ్యక్షురాలు సునీతా రాజేశ్వర్ రెడ్డి, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, ఎస్ఓటుజిఎం కవింద్ర, ఏజీఎం ఐ ఈ డి ఎస్ జ్యోతి, ఏరియా రక్షణ అధికారి ప్రసాద్, డీజీఎం సివిల్ రవి కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ మోహన్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ప్రాతినిథ్య సంఘం ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.



**వాజేడు :**యోగాతో మానసిక ఉల్లాసం, జ్ఞాపక శక్తి ఏకాగ్రత కలిగి కలుగుతుందని తేజావత్ వెంకటేశ్వర్లు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించి, తడసన్, అర్ధ కటి చక్రసన్, త్రికోణసన్, ధ్యానం, భ్రామరి, మొదలగు ఆసన ధ్యానం ప్రాణయమ పద్ధతులను వివరిస్తూ విద్యార్థులకు నేర్పించారు. ఉపాధ్యాయులు సోయం ఆనందరావు, పారిక స్వరూప్ సింగ్, చల్ల గురుగుల మల్లయ్య, రంగు ఆనంద్, సునావత్ శ్రీ కాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి, షిండే రాజేష్, కోకిల శ్రీరంగం పాల్గొన్నారు.




**కాటారం:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు శనివారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు,గ్రామ పెద్దలతో కలిసి యోగాలో పాల్గొన్నారు.మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య,ఆదర్శ విద్యా సంస్థల చైర్మెన్ జనగామ కరుణాకర్ రావు,కరస్పాండెంట్ కార్తీక్ రావు,పిన్సిపల్ కృషిత,నాయకులు,యోగా సాధకులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.



**గణపురం:**గణపురం మండల కేంద్రం లోని ప్రొబెల్ హైస్కూల్ లో శనివారం యోగా డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ధ్యానం చేయడం యోగా ఆసనాలు వేయడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కరస్పాండెంట్ పబ్బా శంకర్ గౌడ్, పాఠశాల డైరెక్టర్లు యాదగిరి గౌడ్, జగ్గారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**రఘునాథపల్లి:** యోగాతో మనిషికి శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో యోగ దినోత్సవాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమేష్ హాజరై యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి అందరితో యోగాను ఎలా చేయాలో నేర్పించారు.మాజీ బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కావటి ముత్యాలు యాదవ్, సీనియర్ నాయకులు ప్రభాకర్, ఉపేందర్, సాయిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రవీందర్, తిరుమల ప్రసాద్, సదానందం, నాయకులు వనేష్, రంజిత్‌కుమార్, రంజిత్, సోమేశ్వర్, సుధాకర్, నరేందర్, హరికృష్ణ, రాకేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.




**ఖిలా వరంగల్ :**అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీమాబాదులోని కివి పాఠశాల లను యందు విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకు బృందం యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ, ప్రతి దినం యోగ మన యువతలో ఒక భాగమైనప్పుడు మన మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, క్రమశిక్షణ, శారీరిక దృఢత్వం ఇవన్నీ పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసిరజని యోగ అధ్యాపకులు రవితేజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**నెక్కొండ:**అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినీలతో యోగాసనాలు వేయించిన ఉపాధ్యాయ బృందం. డాక్టర్ మౌనిక డాక్టర్ సుమన్ డాక్టర్ తహీల, అరుణ్, వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ రవిచంద్రారెడ్డి, మల్లేష్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం టీ కమల కుమారి, ఎన్ రజిని, శిరీష, రజిత, ధర్మ,తదితరులు పాల్గొన్నారు.



**జనగామ ప్రతినిధి:** ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో హైకోర్టు, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యోగ డే ని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్రాం నరసయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



**తొర్రూరు :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని రిక్షా కాలనీ లోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఏసీడీపీఓ విజయలక్ష్మి , సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, పాల్గొన్నారు.



**రాయపర్తి:** ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో పన్నూరు ఆయుష్ డాక్టర్ గజవెల్లి ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన యోగ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సరిత, వైస్ ప్రిన్సిపల్ లీల, ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి , యోగట్రైనర్ కల్పన,పాల్గొన్నారు.



**వరంగల్ టౌన్ :** జూన్ 21 శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కాకతీయ మెడికల్ కాలేజ్ ( కెఎంసి) ఆవరణలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయని ప్రముఖ యోగ గురువు పొశాల శ్రీనివాస్ తెలియజేశారు. నేటి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సుమారు 4000 మంది విద్యార్థిని విద్యార్థులకు యోగాలో భాగమైన ప్రాణాయామం, ధ్యానం , ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించడంతోపాటు, గత 25 సంవత్సరాలుగా యోగాను ఉచితంగా ప్రజలందరికీ అందిస్తున్నందుకుగాను ఈ కార్యక్రమంలోకాళోజీ నారాయణరావు వైద్య, ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పివి నందకుమార్ రెడ్డి, కేఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ కె రామ్ కుమార్ రెడ్డి, ఎస్సార్ విద్యాసంస్థల అధినేత ఏ వరదా రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాగార్జున రెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు.



**నర్సంపేట :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాల, నర్సంపేట మండలంలోనిమహేశ్వరం గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో యోగా ఆసనాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెంటర్‌గా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కందుల స్వామి, ఉపాధ్యాయులు రాజేష్, అరుణ కుమారి, వాణి, శౌరి అసంతిన, రవీందర్ రెడ్డి, రవి, భాస్కర్, రాజ మౌళి, రమేష్, సుజాత, నిర్మల, స్వరూప, పద్మ, శ్రీలత, దివ్య, షేహనాజ్ తదితరులు పాల్గొన్నారు.



**హనుమకొండ టౌన్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ వెలాసిటీ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసి వారికి రోజువారి కార్యక్రమాలలో యోగా అనేది ఒక కార్యక్రమంగా తీసుకోవాలని తెలియజేసి వారందరినీ యోగాలో భాగంగా కొన్ని కృత్యాలను చేయించ డం జరిగింది. ఈ కార్యక్రమం యోగా ఎక్స్పర్ట్స్ కట్ల నర్సయ్య రమణమూర్తి, సదశివారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొండల్ రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పొన్నం రాజు, డైరెక్టర్లు రవీందర్, కర్ణాకర్ రెడ్డి ,మరియు చందులాల్ తోపాటు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో రైతు ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** రైతులకు పెట్టుబడి సాయం అందించి తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12వేల చొప్పున పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. దీన్ని రెండు విడతల్లో (వానా కాలం రూ. 6వేలు, యాసంగికి రూ.6వేల చొప్పున) అందజేస్తారని, ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో 1,52,975 మంది రైతులకు రూ.153.47 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## కెయు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుమ్మయ్య

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. కేయు సెనేట్ హాల్లో శనివారం ఎన్నికల ఫలితాలు లెక్కించగా అధ్యక్షులుగా పోతరబోయిన గుమ్మయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బొక్క మొగిలి,ఉపాధ్యక్షుడుగా పోతనబోయిన అంకూస్ యాదవ్, కోశాధికారిగా తిరుమల్ సింగ్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎండీ వాలీ పాషా,రిక్రియేషన్ సెక్రటరీగా నంగునూరి ఐలయ్య,మహిళా ప్రతినిధిగా జానపట్ల మల్లికాంబ ఎన్నికయ్యారు.కాకతీయ యూనివర్సిటీ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గానికి రంగులుచల్లి,పూలమాలలు వేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పొదుపు సంఘాలతో పేదలకు ఎంతో మేలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** గ్రామీణ ప్రాంతాలలో పేదల ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరినీ సంఘంలో సభ్యులుగా చేర్పించి వారి ఆర్థిక అవసరాలకు ఎంతో తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే హౌస్ బుజుర్గు గ్రామంలో చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం ఏర్పాటు చేసి వారి నుండి ప్రతినెల పొదుపుల రూపంలో డబ్బులు సేకరించి తిరిగి ఆ సభ్యులకు ఆర్థిక అవసరాలు తీర్చుట కొరకు అప్పుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సయ్యద్ మౌలా, పాలకవర్గ సభ్యులు బొడిగ రాంబాబు, షేకు హుస్సేన్, సయ్యద్ కరీం, సయ్యద్ యాకుబ్, సయ్యద్ మౌల, నీలం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలం పొదుమూరు గ్రామ నివాసి బద్ది సమ్మయ్య కుమారుడు మా తోటి ఇసుక క్వారీ కార్మికుడు బద్ది పాపారావు తొమ్మిది రోజుల ముందు మృతి చెందాగా దశ దిన కర్మలకు వారి కుటుంబానికి దాతల సహకారాలతో యాభై కెజిల బియ్యం రూ.1000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పాపారావుకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు అబ్బాయి 10 సంవత్సరాలు అమ్మాయికి 8 సంవత్సరాలు ఆ చిన్న పిల్లలు వారి పిల్లల చదువులకొరకు ఎవరైనా దాతలు స్వచ్ఛందగ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయగలరని కోరుకుంటున్నాం వారి పిల్లలకు సహాయం చేసిన వారం అవుతారు.గుగ్గిళ్ల సురేష్ మాదిగ జిల్లా ప్రధా న కార్యదర్శి లంజపెల్లి సారయ్య, లంజపెల్లి ఆదినారాయణ, ఎర్రవుల కృష్ణ, ఎట్ల పెద్ద లక్ష్మణ, ఎట్ల అశోక్, ఎర్రవుల నర్సింహా, బద్ది సంతోష్, బద్ది రఘబాబు పాల్గొన్నారు.

# బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

### బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డా. తిరునహరి శేషు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థుల పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ సాధనకై బిసి జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బిసిల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బిసి విద్యార్థులకు చెల్లించే ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బిసి విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35 వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంలోనైనా ప్రభుత్వం హామీ మేరకు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదనలకి సంబంధించిన ఫైల్ గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ తరచూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసినారు. బీసీల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్,బిసి నాయకులు చిన్నాల యశ్వంత్, యాదవ్, బండి దేనియల్ నేదునూరి రాజమౌళి, బుట్టి శామ్ యాదవ్, దారా జనార్ధన్, ఆకారపు మోహన్, కేడల ప్రసాద్, తాడిశెట్టి క్రాంతి, రాచకొండ ప్రవీణ్, వేణుమాధవ్ గౌడ్, డాక్టర్ తండు నాగయ్య, వంగపండ్ల నరేందర్, డాక్టర్ శ్రీనివాస్, కృష్ణకుమార్, హైమావతి, బేబీ డాక్టర్ విజయ్ ప్రకాష్, శ్రీధర్, దామోదర్, గోగికార్ రవీందర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి చేరికలు జరిగాయి. శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు టాన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీమాజీ మండల అధ్యక్షుడు వెంకన్న కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల నాయకలు బీరం శ్రీపాల్ రెడ్డి చంటి స్వామి కిషన్ పేరాల సురేందర్ చాంద్‌పాష శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## కక్ష్యపూరితంగానే అధికార పార్టీనాయకుడని బద్నాం చేస్తున్నారు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూరపాటి అశోక్



**ప్రజాపక్షం / వేలేరు :** భూతగాద విషయంలో పంచాయతీ తీర్పు వెలువరించాలని వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన తూటిక రాజేశ్వరి, తూటిక శ్రీనివాస్ గ్రామపెద్దల సమక్షంలో వారసత్వంగా వచ్చిన 1.28 గుంటల భూసమస్యను పరిష్కరించాలని వేడుకోగా గ్రామానికి చెందిన పెద్దల సమక్షంలోనే ఇరువురికి సమాన భాగాలుగా పంచి ఇవ్వగా వారు ఇరువురు తన తల్లి సంరక్షణార్ధం రూ.2లక్షల బ్యాంక్‌లో డిపాజిట్ చేసి నెలవారిగా ఇవ్వాలని తీర్మానించుకొని డబ్బులు అక్రమంగా వాడుకున్నారని నేను అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడనని బద్నాం చేయడం సమంజసం కాదని కూరపాటి అశోక్ ఆవేదన వ్యక్తం చేసున్నాడు.ఈసంధర్భంగా శాలపల్లిలో గ్రామస్థుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేషంలో కూరపాటి అశోక్,తూటిక శ్రీకాంత్,తూటిక రాజేశ్వరి మాట్లాడుతూ తూటిక శ్రీనివాస్ తన వదిన రాజేశ్వరికి తెలియకుండానే అక్రమంగా 20 గుంటలభూమిని తన పేరుమీదుగా పట్టాచేయించుకోవడమేకాకుండా మిగతా భూమిని తన అక్కచెల్లెల్లకు కూడాస్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తూటిక మల్లమ్మకు నేను ఒక్కడినే వారసుడనని నమ్మబలికి తనపేరు మీద తనఅక్క చెల్లెల్ల మీద పట్టా చేయించుకొని రాజేశ్వరిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రాజేశ్వరి,తన కుమారుడు శ్రీకాంత్ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు ఈసంఘటన నిమిత్తం స్థానిక తహశీల్దర్ కార్యాలయంలో ఇరువురం సంప్రదించగా తానొక్కడినేనని వారసుడనని నమ్మబలికి పట్టాచేయించుకున్నాడని తక్షణమే అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తహశీల్దార్ తెలిపారని అన్నారు,అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలుపుతూ కూరపాటి అశోక్ వద్ద మల్లమ్మ సంరక్షణార్ధం బ్యాంక్ డిపాజిట్ చేస్తామని ఉంచిన బడ్డుల విషయంలో పంచాయితీకోసం తూటిక శ్రీనివాస్ డిపాజిట్ డబ్బుల వాడుకున్నారని గ్రామంలలో బద్నాం చేనడం సబబు కాదని శ్రీకాంత్,రాజేశ్వరి ఆవేధన చెందుతూ శ్రీనివాస్ నుండి మమ్ముల‌ను రక్షించి మాకు సబంబదించిన ఆస్థిని మాకు చెందేవిధంగా చూడాలని వేడుకుంటున్నారు .

## శిలాఫలకం ధ్వంసం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రపు చెరువు కట్టపై నిర్మించిన శిలాఫలకంను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణప సముద్రం చెరువును అభివృద్ధి చేసేందుకు బోటిం గ్, కాటేజీలు తదితర అభివృద్ధి పనులు చేసేందుకు శిలాఫలకాన్ని ఏర్పాటుచేసి పనులను ప్రారంభించారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సీరియస్ తీసుకున్నారు. మోరంచపల్లి, గణపురం, భూపాలపల్లి ఏరియాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించిన శిలాఫలకాలు ధ్వంసం చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సీరియస్ గా తీసుకున్నారు.

## రాజ్యాధికారం చేపట్టే దిశగా ముదిరాజ్‌లంతా ఏకం కావాలి

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి



**ప్రజాపక్షం/దుగ్గొండి:** రాజ్యాధికారం చేపట్టే దిశగా ముదిరాజ్‌లంతా ఏకం కావాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి అన్నారు. శనివారం గిర్నిబావిలోని వందన గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన ముదిరాజ్ మహాసభ జిల్లా సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పొన్నం మొగిలి పాల్గొని మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఏ పార్టీలో ఉన్నా ముదిరాజ్ కులస్థులు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా గెలవడం కోసం అందరం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ముదిరాజ్ కులస్థులకు ఎక్కువ సీట్లు కేటయించే విధంగా పార్టీపై ఒత్తిడి తేవాలన్నారు. ఈనెల 27న జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం జరుగనున్నందున దానికి ముదిరాజ్ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాష్ హాజరుకావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలో ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్‌గా శానబోయిన రాజ్‌కుమార్, జింకల కొమ్మాలు, నీరటి సదానందం, గోనెల పద్మ, సోమయ్య, గుండా రాకేష్, పల్లె రమేశ్, జయరామరాజు, దామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అక్రమాలు అరికట్టాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్‌లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి భారీ ర్యాలీ నిర్వహించారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాటాపూర్‌లో 108 మందికి భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశామని, కొన్ని రోజుల తర్వాత ఎన్నికలు రావడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇండ్ల పట్టాల లబ్ధిదారులను అధికారులు జాప్యం చేయడంతో అక్కడి ఎంఆర్ఓను కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన కూడా ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. మాజీ జడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు దండగుల మల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు దిడ్డి మోహన్‌రావు, నుశెట్టి రమేష్, పోగు నగేష్, ఇంద్రారపు లాలయ్య, సాయిని లక్ష్మీ నర్సు, బందెల తిరుపతి, దొనకే తిరుపతి, గ్రామ అధ్యక్షుడు రంగు సత్యం, ఎండి రఫిక్, గండు బిక్షపతి, జాదు చంద్రంపాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** గిరిజన గ్రామాలలో సామాజిక మౌళిక సదుపాయాలు ఆరోగ్యం, విద్య, గిరిజనుల జీవన నాణ్యతను మెరుగు పరచడం లక్ష్యంగా ధర్తి అబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని వరంగల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, ఖానాపురం మండల ప్రత్యేక అధికారి సౌజన్య తెలిపారు. ఖానాపురం మండలంలోని భద్రుతండా, బోటిమీది తండాలలో ధర్తి ఆబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం, ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ భారతదేశ సామాజిక ఆర్థిక ప్రధాన స్రవంతిలోకి అనుసంధానించడానికి, గిరిజనుల ఆదాయ ఉత్పత్తి, ఆర్థిక సాధికారత కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె శ్యామల, ఏ రవిలు అధ్యక్షతన వహించగా తహసీల్దారు నంగునూరు రమేష్, ఎంపిడిఓ సునీల్ కుమార్, మెడికల్ ఆఫీసర్ జ్యోతి, పశు వైద్యాధికారి శ్రీలక్ష్మి , వింధ్య, డిటిడిఓ ఎస్ఆర్‌పి తేజావత్ గంగయ్య, వ్యవసాయాధికారి శ్రీనివాస్, ఐసిడిఎస్ అధికారులు, బ్యాంక్ అధికారులు, పాల్గొన్నారు.

## ఒలంపిక్ రన్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు ఈనెల 23వ తేదీన ఉదయం నెహ్రూ పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఒలంపిక్ రన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒలంపిక్ రన్ కార్యక్రమంలో యువత, క్రీడాకారులు క్రీడా అసోసియేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లను ఆక్రమించుకున్న నిరుపేద కుటుంబాలు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని దుబ్బ తండా సమీపంలో నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్రూం ఇండ్లను నిరుపేద కుటుంబాలు ఆక్రమించుకోవడం జరిగిందని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకూబ్ తెలిపారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ దశల వారిగా అర్హులైన పేదలకు సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుబ్బతండా వద్ద 280 ఇండ్లను నిర్మించి పేదలకు పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందన్నారు. ఆందోళన చేస్తున్న సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ డబుల్ బెడ్రూం వద్దకు చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేదలకు అతిత్వరలో డబుల్ బెడ్రూం ఇండ్లను కెటాయిస్తామని చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

## మండల యూత్ అధ్యక్షుడు బోల్లికొండ మధు

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పోనుగోడులో శనివారం ఎంపిపికైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానికి మండల యూత్ అధ్యక్షుడు బోల్లి కోండ మధు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ ఎంపికైన ప్రతి ఒక్కల లబ్దిదారుడు ప్రభుత్వం ఇచ్చిన నమూన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ప్రజలకు విడుతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు అందేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ఎమ్మెల్యే మురళినాయక్ ముందుడుగు వేస్తున్నారని మొదటి విడితలో ఎంపిక కానివారు ఎవరూ నిరాశ చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇండ్లు మంజూరు చేయిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విజయ ముత్యం లక్ష్మీ నారాయణ కర్రె యాకయ్య కర్రే వీరయ్య శ్రీను బోల్లికోండ సుధాకర్ మంగ దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# పరిశుభ్రంగా అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/కొల్చారం:**కొల్చారం మండలం సంగాయిపేట్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం ను శని వారం ఆయనఆకస్మికంగా పరిశీలించారు. హాజరు పట్టికలు, రిజిష్టర్లు, తరగతి గదిలలో విద్యార్థుల సామర్థ్యలను పరిశీలించారు. యూనిఫామ్స్, నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్ అందించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తామని ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో నూతన మెను ప్రకారం పిల్లలకు పోషక విలువగల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కాసేపు గడిపారు. బోర్డుపై రాసిన పదాలను పిల్లలతో చదివించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు కంఠస్థ పద్యాలు చక్కగా చెప్పడంతో అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో ప్రాథమిక విద్య నేర్పాలని, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఈ విషయమై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/రేగోడ్:** అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై పోచయ్య శనివారం తెలిపారు రేగోడ్ మండలం లో పెద్ద తండాకు చెందిన శంకర్ నాయక్ 60 ఆస్తమా వ్యాధి తో చికిత్స పొందుతున్నాడని శుక్రవారం రాత్రి కుర్చీ పై కూర్చొని అకస్మాత్తుగా ఊపిరాడక మృతి చెందాడని భార్య మాలి బాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు పంపించామని ఎస్సై పోచయ్య తెలిపారు

## రేషన్ షాపులను డిఎస్ఓ నిత్యానంద తనిఖీ



**ప్రజాపక్షం/నర్సాపూర్:**ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డు దారులకు 70 శాతం రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందని డీఎస్ఓ నిత్యానందం తెలిపారు. శనివారం నర్సాపూర్ పట్టణం లోని 32,12 నెంబర్ గల రేషన్ దుకాణాలను, ఎంఎల్ఎస్ పాయింట్ గోదామును డిఎస్ఓ పి,నిత్యానంద ఆకస్మికంగా తనిఖీ చేశారు, సందర్భంగా రికార్డులను పరిశీలించి బియ్యం నిలువలను నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు100 బియ్యం పంపిణీ చేయాలని అందుకు అవసరమైన బియ్యంను గోదాంల నుంచి పంపిస్తామని అన్నారు, అదేవిధంగా ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాములో బియ్యం నిలువలను రికార్డులను పరిశీలించారు. రేషన్ డీలర్లకు తప్పకుండా గోదాములో బియ్యం తూకం వేసిఇవ్వాలని ఆయన సూచించారు, మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడం వల్ల కొంచెం ఇబ్బంది అవుతుందని జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని 100 పంపిణీ చేస్తామన్నారు. ఈనెల 30 వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు సూచించారు, ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, గోదాం ఇంచార్జ్ నయీముద్దీన్, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామంలో యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు నీలం సాయికుమార్ తెలిపారు. లలితా కన్స్ట్రక్షన్స్,నిర్మల్ గోల్డ్ వారి సహకారంతో యుపిఎస్ పాఠశాలలో శనివారం బిఆర్ఎస్ నాయకులు నీలం సాయికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, పెన్నులు వంటి సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ మల్లేశం పాల్గొని పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో, మంచిగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, నాయకులు కొత్తపల్లి మధు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని మాజీ ఎంపిపి పురం నవనీత రవి ముదిరాజ్ అన్నారు.మనోహరాబాద్ మండలంలోని రామయపల్లి గ్రామానికి చెందిన మార్కంటి బాబు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం రామయపల్లి గ్రామంలో మాజీ ఎంపిపి పురం నవనీత రవి ముదిరాజ్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు.బిఆర్ఎస్ నాయకులు ,గ్రా మస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పిఓఎస్ యంత్రాల పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎరువుల అమ్మకం తప్పనిసరిగా ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తెలిపారు. శనివారం మెదక్ రైతు వేదికలో 150 ఈ పాస్ మెషిన్లను ఎరువుల ఆగ్రో రైతులు డీలర్లకు వ్యవసాయ అధికారి వినయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2017 నుండి యూరియా కాంప్లెక్స్ పొటాష్ వంటి ఎరువులను పి ఓ ఎస్ యంత్రం ద్వారా రైతుల యొక్క ఆధార్ కార్డు వివరాలను వేలిముద్రలను తీసుకొని ఎరువుల అమ్మకాలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో 2017 నుండి ఎరువుల డీలర్లు పిఓఎస్ యంత్రాలను ఉపయోగించి ఎరువులు అమ్మకాలను జరుపుతున్నారు. నూతన సాంకేతిక సాఫ్ట్వేర్ లో ఆధునీకరించి కొత్తగా వచ్చిన ఎల్వన్ పిఒఎస్ మిషన్లను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతన ఆధునిక సాఫ్ట్వేర్ కలిగిన ఈపాస్ మెషిన్లను అందజేయాలని ఆదేశించిన మేరకు మెదక్, రామయంపేట డివిజన్ పరిధిలో గల 150 మంది ఎరువుల, అగ్రో రైతు సేవ కేంద్రాల ప్రాథమిక సహకార సంఘం డీలర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కొత్తరకం మిషన్ల ద్వారా జూలై ఒకటో తారీకు నుండి అమ్మకాలు నిర్వహించాలని అదే విధంగా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం మాత్రమే ఎరువుల అమ్మకాలను జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల, రామయంపేట ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ, టెక్నికల్ ఏవో హర్ష, యాదగిరితో పాటుగా మండల వ్యవసాయ అధికారులు, ఆయా మండలాల మండల వ్యవసాయ అధికారులు ఐపీఎల్ ఎరువుల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదింటి వారిని ఆదుకునేందుకే ఇందిరమ్మ ఇళ్లు



**ప్రజాపక్షం/శివ్వంపేట:**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారముతో శివంపేట మండలం కొంతాన్ పల్లి, పోతులబోగుడ, బంజారా తాండ, తౌరియాతాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట్ మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి వారిని ఆదుకున్నందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో పనులు ప్రారంభించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీమండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్యామాధవరెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్స్ అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్త రవినాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, శరభయ్య పటేల్, బిక్షపతి, విశ్వనాథం, నర్సింలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### సిడిపిఒ హేమా భార్గవి



**ప్రజాపక్షం/నర్సాపూర్:**మత్తు పదార్థాలకు విద్యార్థులు దూ రంగా ఉండాలని సిడిపిఒ హేమ భార్గవి అన్నారు. శనివారం నషముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ పట్టణం లోని ఉన్నత పాఠశాలలో ఎం ఇఒ తారాసింగ్ ఆధ్వర్యంలో పిల్లలకు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, చిన్నతనంలో ఆట పోటీలపై శ్రద్ధ వహించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి హాజరై మాట్లాడారు పిల్లలు చిన్నతనం నుంచి మ త్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడడం కోసం ఇటువంటి అ వగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నా రు. పిల్లలు చదువుతోపాటు క్రీడలు ఆడాలని సూచించారు. ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

### నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి
### గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**మండలం బీ.వెంకట పూర్, బుజరంపేట, ముట్రాజ్ పల్లి, రాజీపేట, వెంకట్రావుపేట, తునికి గ్రామాల్లో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే ప్రజల మన్ననలు ప్రభుత్వం పొందుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో గతంలో మాదిరిగా అవకతవకలు లేకుండా ఈ ప్రభుత్వంలో పకడ్బందీగా అమలు చేసిందన్నారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇండ్లను పంపిణీ చేయడం ప్రభుత్వ ఆదేశానుసారంగా ఇళ్లను నిర్మించుకోవాలన్నారు పనులు నడిచే విధంగా బిల్లులు మంజూరు అవుతాయని సూచించారు. వానాకాలం పంటలకు రైతు భరోసా రైతు ఖాతాలో జమైందని అన్నారు పెట్టుబడి సాయంగా ఈ రుణం ఎంతగానో రైతులకు మేలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికలను సహకారం చేసే విధంగా గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందన్నారు. మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 3,57,000 రూపాయల చెక్కులను ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు తాలూకా ఇంచార్జ్ రాజిరెడ్డి చెక్కులను అందజేశారు సీఎం సహాయనిది పేదోడికి ఓ వరం లాంటిదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని శ్రీ తునికి నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు రాజేష్ విగ్నేష్ ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, తునికి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ చారి, నాయకులు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఆత్మ కమిటీ సభ్యులు రాజు, నాయకులు ,మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం నాయకులు అజరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**వర్గీకరణ ప్రకారం ధృవీకరణ పత్రాలను జారీ చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ శనివారం ప్రకటనలో ఆరోపించారు.ఎస్సివర్గీకరణ జరిగినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎస్సి వర్గీకరణ ప్రకారంఎస్సిలకు గ్రూపుల వారీగా ధృవీకరణ పత్రాలు ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న క్రమంలో విద్యార్థులు నష్టపోయో అవకాశం ఉందని వెంటనే విద్యార్థులకు జిఒ ప్రకారం ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని డిమాండ్ చేసారు.

## మధ్యాహ్న భోజనం వంట సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/వాజేడు :**వాజేడు మండల విద్యా వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజనం పథకం సంబంధించిన 42 పాఠశాలలకు శుక్రవారం వంట సామాగ్రి విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు అందజేశారు. వంట పాత్రలు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని మెనూ ప్రకారం రుచికరమైన పరిశుభ్రమైన భోజనం విద్యార్థులకు అందించాలని అన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమంగా అరెస్టు.. దుర్మార్గమైన చర్య

కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి

**ప్రజాపక్షం/గణపురం:**ప్రభుత్వ అసమర్థత విదానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్టు చేసి గొంతు నొక్కడమే ప్రజాపాలన అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి అన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లడుతూ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైదారాబాద్ ఎయిర్పోర్టులో అక్రమ అరెస్టుచెయ్యడంతీవ్రంగాఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని హెచ్చరించారు. బేషరతుగా కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలని డిమండ్ చేశారు .లేని పక్షంలోపెద్దఎత్తుననిరసనకార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## భూభారతి గడువు పెంచాలని వినతి

**ప్రజాపక్షం/గణపురం:**భూ భారతి గడవు పెంచాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో గణపురం తహసీల్దార్ సత్యానారాయణ స్వామికి శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి లో ప్రజలు రైతులు తమ భూముల పట్టాలు చేయించడానికి అవకాశం ఇచ్చారని కొందరు రైతులకు సమయం సరిపోక దరఖాస్తులు చేసుకోలేదని జూలై 10వ తారీఖు వరకు గడువు పెంచాలని కోరారు. పేద ప్రజలు రైతుల తరపున జిల్లా కలెక్టర్తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించాలని కో రారు .ఇంజపెల్లిరవికుమార్తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సదాశివపేట బాలికల ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఆధునిక తరగతులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట లోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ ( కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ) నిధుల సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ఆధునికీకరించిన తరగతి గదులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ బడి బయట పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులు సామాజిక ప్రయోజనాల కోసం వినియోగించడంలో బాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు అభివృద్ధి కి పారిశ్రామిక వేత్తలు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ తవక్కం అనే స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధి లో బాగస్వాములైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. వారి కృషి హర్షనీయమని పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిదులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపడతాయన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ,యూనిపారమ్స్, డిజిటల్ విద్యాబోధన, పాఠశాలకు కావలసిన వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, తహసీల్దార్, వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం సంస్థల ప్రతినిధులు కృష్ణ కుమార్, సురేష్, దినేష్, బాబు, కె,దుర్గాప్రసాద్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసిన కెసిఆర్

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:**ప్రొఫసర్ జయశంకర్ స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొండపోచమ్మ సాగర్ వద్ద ప్రొఫసర్ జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర సాధనకు నాలుగు తరాల నేతలు, ఉద్యమకారులతో పనిచేసి తెలంగాణ శ్వాసగా బ్రతికిన మహోన్నతుడు కాగా, ఆరు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో నిరంతరంగా ప్రవహించిన జీవ నది ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. ఉద్యమాలకు ఊపిరి పోసిన ఆయన ఎన్నో కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం ఎడారిని తలపించేదని, అయితే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి తాగునీరు, సాగునీటిని అందించినట్లు తెలిపారు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందగా, చెరువులు, కుంటలు, వాగులు, వంపులలో నీరు ప్రవహింప చేసి రైతుల పాలిట దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. కుల వృత్తులను ప్రోత్సహించిన కేసీఆర్ వారి జీవన ప్రమాణాలు పెంచి సంపద సృష్టించినట్లు గుర్తు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ పరువు తీసుకుంటున్నట్లు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన హామీలు అమలు చేయకుండా అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు చెప్పారు. మూర్ఖపు మాటలు మానుకొని రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్లు జేజేల వెంకట్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, కొండపాక మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు పాండు గౌడ్, రామచంద్రం, అర్జున్ గౌడ్, రవీందర్, నేతలు కృష్ణ గౌడ్, మేకల కనకయ్య, ప్రభాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, బాలేశం, కిరణ్ గౌడ్, భాస్కర్, మద్ది రాజి రెడ్డి, పాల రమేష్ గౌడ్, అహ్మద్, ఉమర్, స్వామి చారి, ఐలేని, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శారీరకంగా మానసికంగా దృడంగా ఉంచే దివ్య ఔషధమే యోగా

జిల్లా ఎస్పిపరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ఒత్తిడిని దూరం చేసి బావోద్వేగాలను నియంత్రిస్తూ శారీరకంగా మానసికంగా దృడంగా మార్చే దివ్యఔషదమే యోగా జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ అన్నారు. అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిలా ఎస్పీ పరితోష్ ఫంకజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇషాపౌండేషన్ నుండి సుమిల్ పాటిల్ డా, మోహీనీ హాజరై జిల్లా పోలీసు అధికారులు ,సిబ్బందితో యోగా ఆసనాలు దాన్యం ,శ్వాస పైన ద్యాస సూర్య నమస్కారాలు ,ప్రాణాయామము, తదితర ఆసనాలు చేయించడం జరిగిందన్నారు. జూన్ 21 న యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఈ రోజు ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. యోగా విజ్ఞానం శరీరం పైననే కాదు, మనసు పైన కూడా పట్టు సాదించడం యోగా లక్ష్యం అన్నారు. స్వామి వివేకనంద వారు చెప్పినట్లు వినోచిత కార్యం తొణికసలాడే జీవకల ఆశావాహ దృక్పథం ఇవన్నీ శక్తి సాంకేతికలు అన్నారు. జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుబాకాంక్షలు తెలిపారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుచున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ డ్రగ్ రహిత సమాజనిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా పోలీసు అధికారులు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ .సంజీవరావు, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు ,డిఎస్పీ లు సత్తయ్యగౌడ్, నరేందర్, సురేందర్ రెడ్డి ఆర్ఐ రామారావు, రాజశేఖర్రెడ్డి, ఇన్స్పెక్టర్స్ ,రమేశ్, నాగేశ్వర్ రావు, కిరణ్ ,రమేష్, సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు స్థానిక ఎంపిడిఒ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండలానికి సంబంధించి 293 మంజూరు కాగా గ్రామంలో 28 ఇండ్లు కావడంతో శంకుస్థాపన చేపట్టామన్నారు. నిరుపేదలకు ఇళ్లకు కృషి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు లకు నిజాంపేట మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సావిత్రి, మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నీలం బాబు, కృష్ణారెడ్డి, రవి, కుమార్ లక్ష్మణ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు అధికారులు కృషిచేయాలి

కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** మాదక ద్రవ్యాల నిర్మూలనపై వారం రోజుల పాటు ప్రణాళిక బద్దంగా యువతకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో యాంటి డ్రగ్స్ అవేర్నేస్ 2025 కార్యచరణ పై జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అనేవి సమాజానికి చీడపురుగులాంటి అన్నారు. ముఖ్యంగ మాదక ద్రవ్యాలకు యువత ఆకర్శితులవుతారన్నారు. కాబట్టి ఉన్నత పాఠశాల విద్యస్థాయి నుండి, ఇంటర్మీడియట్, ఐటిఐ పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలపై ప్రధానంగా ఫోకస్ పెడుతూ ఈనెల 26 వరకు మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే అనర్థాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మాదక ద్రవ్యాల అవేర్నేస్ కార్యక్రమాల్లో భాగంగా ఒక రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు వేర్వేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ తదిర కాంపిటిషన్స్ నిర్వహించాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో సమీప ప్రాంతాల నుండి పోలీస్,ఎక్సైజ్ విద్యా శాఖ అధికారులతో అయా విద్య సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి విద్య సంస్థలో వాల్పోస్టర్లు అంటించాలని, యువతకు ఆకర్శించేలా మాదక ద్రవ్యాల నియంత్రణపై యువకులచే స్లోగన్స్ రాయించాలన్నారు. ఈనెల 26న చివరి రోజు విద్యార్థులతో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని , వక్తలచే అవగాహన కల్పించాలని జిల్లాల సంక్షేమ అధికారి లక్ష్మి కాంత్రెడ్డిని ఆదేశించారు. ఆనంతరం మాదక ద్రవ్యాల నియంత్రణ పోస్టర్లు జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రోహిబిషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్రెడ్డి. డిఈఓ శ్రీనివాస్రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్. వివిధ శాఖల అధికారులు పాల్నొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట్ మండల పరిధిలోని నందగోకుల్ నస్కల్ గ్రామాలకు చెందిన స్వప్న అనారోగ్య కారణంతో స్వర్గస్తులైనారు. ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన లీలా గ్రూపు సభ్యులు ఇట్టి సమాచారాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలియజేయగా శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు 25 కేజీల బియ్యం అందజేశారు. అదే విధంగా నస్కల్ గ్రామానికి చెందిన తంగలపల్లి (సాకలి) సత్యం అనారోగ్యం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ పేదవాళ్లకు మీరు అందించే సహాయం చాలా గొప్పది ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ఎంపిపి సిద్దరాములు, ఎల్లం యాదవ్, దుబాసి సంజీవ్, పోచయ్య గ్రామస్తులు మహిళలు లీలా గ్రూపు సభ్యులు రాజుగారు బాబు, సురేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/కొండపాక: కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆయుష్ విభాగం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిని ఆధ్వర్యంలో శనివారం యోగా దినోత్సవం నిర్వహించి, యోగా ప్రాముఖ్యతను వివరించారు.ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే నినాదంతో యోగాను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ పలువురు నాయకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.అలాగే కొండపాక ఉన్నత పాఠశాలలో వ్యాస మహర్షి యోగా సొసైటి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్, శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే మండలం లోని అన్ని గ్రామాల్లో పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించి విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను వివరించారు.

## పేద ప్రజల బాంధవుడు సిఎం రేవంత్

### సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : పేద ప్రజల బాంధవుడు సిఎం రేవంత్‌రెడ్డి అని సిద్దిపేట కాంగ్రెస్ నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో శనివారం రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుభరోసా ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్నప్పుడు వారి కళ్లలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెట్టుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నవారు జాబితాలో తమ పేరు ఆందోళన వద్దని, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లమంజూరు ఏవైన అనుమానాలుంటే తమ దృష్టికి తీసుకవస్తే వారి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. మరో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలిని పొందవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం పురస్కరించుకుని శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో గల ఇందిరా గాంధీ స్టేడియంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్, యువజన క్రీడల నిర్వహణ అధికారి వై.దామోదర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పతంజలి, వశిష్ఠ యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, లతో కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొని, యోగా అభ్యాస కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు. యోగా గురువు రవి అధికారులతో ఆసనాలు చేయించారు.పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. సంబంధిత ఇతర శాఖల అధికారులు క్రీడాకారులు క్రీడాభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో భూభారత చట్టాన్ని ఆదివాసులకే వర్తింపజేయాలి

### నవనిర్మాణ సేన మండల అధ్యక్షుడు మొడెం నాగరాజు



ప్రజాపక్షం/వాజేడు:ఏజెన్సీలో భూభారతి చట్టాన్ని ఆదివాసులకే వర్తింపజేయాలని ఆదివాసి నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మొడెం నాగరాజు అన్నారు. వాజేడు మండలం లోని ఇప్పగూడెం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2018 భూ ప్రక్షాళన సమయంలో షెడ్యూల్ ప్రాంతమైన వాజేడు మండలంలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి హస్తగతం అయిందని అన్నారు. భూభారతి చట్టం పైన ఆదివాసులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ భూములన్ని వలస గిరిజనేతరులు ధరణి లోని కొన్ని లోసుగులను అడ్డుపెట్టుకొని వేలాది ఎకరాల భూములను కాజేసారని అన్నారు. భూభారతి చట్టం పైన ఆదివాసులకు సమగ్ర అవగాహన అధికారులు కల్పించకపోవడం కారణంగానే ఇంకా అనేకమంది దరఖాస్తులు చేసుకోలేక పోయారని అన్నారు. దరఖాస్తు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అధికార పార్టీకి చెందిన వలస గిరిజనేతరుడు రాజకీయ నాయకుడు అవతారం ఎత్తి నిత్యం తాహసిల్దార్ కార్యాలయంలోనే తిష్ట వేసి అక్కడే ఉంటున్నాడని ఆయన మండిపడ్డారు. మండలంలో సమగ్ర సర్వే చేపిస్తే అధికారులు అవినీతి బాగోతం బట్టలు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సిక రాజేందర్, కొర్స చందు, మొడెం శ్రావణ్, కుంజ అనిల్, పూనెం విజయభాస్కర్, కుర్స మోహన్ తేజ పాల్గొన్నారు.

# పోలీస్ కళా బృందంతో కనువిప్పు కార్యక్రమం

ప్రజాపక్షం/కొండపాక: సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం శుక్రవారం రాత్రి కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మేదినీపూర్ గ్రామంలో పోలీస్ కళా బృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మంత్రాలు తంత్రాలు, మూఢనమ్మకాల పై రోడ్డు యాక్సిడెంట్ పై, మహిళా చట్టాలపై, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి పేకాట ఆడుట వలన కుటుంబంలో జరుగుతున్న సంఘటనలు గురించి కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు శ్యాం సుందర్, ప్రసాద్, కనకయ్య, బిక్షపతి, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రాష్ట్ర రవాణా శాఖ నిర్దేశించిన ప్రకారం నెంబర్ ప్లేట్ బిగించుకోవాలని, తరువాత స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాహనాదారులు ట్రాఫిక్, రోడ్డు నింబంధనలు పాటించాలని సూచించారు.తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని హెల్మెట్ వాడకం గురించి తెలిపారు.గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్‌కు తెలపాలని ఆయన సూచించారు.బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దని, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని, ఏదైన సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కల నెరవేర్చే నాయకుడు పొన్నం



ప్రజాపక్షం/కొహెడ: వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీం రెడ్డి తిరుపతిరెడ్డి శనివారం వెంకటేశ్వర్లపల్లిలో ప్రతిక విలేకరుల సమావేశంలో ప్రజల కల నెరవేర్చే నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ అని అన్నారు.వెంకటేశ్వర్లపల్లి, చెంచల్ చెరువుపల్లి గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్డును వేయించిన ఘనత మంత్రి పొన్నం ప్రభాకర్‌దే అన్నారు.గతంలో రోడ్డు కోసం చాలా ధర్నాలు జరిగినా అందని ద్రాక్షగానే మిగిలిందని, రోడ్డు కోసం చాలా ఎలక్షన్లలో గత ప్రభుత్వం చాలా వాగ్దానాలు చేసి గెలిచి మాట నిలబెట్టుకోలేకపోయిందన్నారు.రోడ్డును మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రోడ్డు పనిని ప్రత్యేక దృష్టితో త్వరగా పూర్తి చేయడానికి కృషి చేసిన డీఈ మహేశ్వర్‌కు ఏఈలు వాసుదేవరెడ్డి సాయి పవన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెంచల్‌చెరువుపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో శనివారం గ్రామానికి చెందిన పడిదం నర్సింహారెడ్డి, వెంకటరెడ్డిలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి వంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి అధ్యక్షులు బాలేషంగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/కొహెడ:భారత కమ్యూనిస్టు పార్టీ కొహెడ మండలం కార్యదర్శిగా మండలంలోని పెద్ద సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ నెల 20వ తేది శుక్రవారం రోజునసిపిఐ కొహెడ మండలం మహాసభ మండల కేంద్రంలోని సింగరాయ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగాసిపిఐజాతీయ కార్యవర్గ మంద పవన్ హాజరైయ్యారు.మహాసభలో మండల కార్యదర్శిగా ఎన్నికైన వేల్పుల శ్రీనివాస్‌తో పాటు 21 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వేల్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వివిధ సమస్యలపై అలాగే కార్మిక, రైతుల సమస్యలపై, పాలక ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతానన్నారు.తన పై నమ్మకం ఉంచి పదవి రావడానికి సహకరించినసిపిఐజాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులకు, కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ధర్నా



ప్రజాపక్షం/ జిన్నారం : పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి నేతృత్వం ,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మహాధర్నా నిర్వహించారు. ఈ నిరసన ధర్నాకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా ఎమ్మెల్యేలు చింతప్రభాకర్, కొత్తప్రభాకర్‌రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి మాణిక్‌రావు, డిసిఎం స్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ మఠం బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలోని రామ చంద్రాపురం ,జిన్నారం, పటాన్‌చెరు, అమీన్పూర్, మండలాల్లో కలిపి సుమారు 42,302 ఎకరాల భూమికి రైతులు ఆధారపడుతున్నారు. అయితే ఇప్పటి వరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం కరోనా వంటి సంక్షోభ సమయంలో కూడా రైతులకు నిధులు నిలిపివేయకుండా అందించిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, ఊట్ల మాజీ సర్పంచ్ కొరివి అంజనేయులు జిన్నారం ,మాజీ జెడ్‌పిటిసి కొలను బాల్‌రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య గుమ్మడిదల మండలం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జిన్నారం అధ్యక్షుడు రాజేష్ గుమ్మడిదల మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి సర్కిల్, అధ్యక్షుడు పరమేష్, యాదవ్ తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయంలో ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానానికి ఒక సంవత్సర కాలపరిమితికి తెలంగాణా ప్రభుత్వంచే నియమించబడిన ధర్మకర్తల మండలికి ఈ రోజు (2106 2025) ఉదయం గం॥ 1130 ని లకు ప్రమాణ స్వీకారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్ శేషభారతి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాయిని రాజేందర్ రెడ్డి గారి సమక్షంలో ధర్మకర్తలచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ధర్మకర్తల మండలికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా॥



బి.శివసుబ్రహ్మణ్యం అధ్యక్షులుగాను, ధర్మకర్తలుగా తౌనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి. ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు మరియు ఎక్స్ ఆఫీషియో మెంబర్ పార్నంది నర్సింహమూర్తిలచే నిబంధనల మేరకు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ధర్మకర్తలందరినీ అభినందిస్తూ కండువా కప్పి సత్కరించారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ధర్మకర్తలందరూ దేవస్థాన చైర్మన్ తో కలసి దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని ఇఒ మరియు అర్చకులు, సిబ్బంది సమన్వయంతో ఆలయ వ్యవహారాలు ధర్మబద్ధంగా నిర్వహించాలని, ఆలయంలోని ఆచార సంప్రదాయాలకు భంగం కలిగే విధంగా వ్యవహరించకూడదని ఆలయ ప్రాంగణంలో ఆలయ పరిపాలనా నిర్వహణలో రాజకీయాలకు తావియ్యకుండా ఆలయ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని సభాముఖంగా ధర్మకర్తలను కోరారు. అట్లాగే ఉత్సవాల్లో ముందుండి భక్తులకు ఎలాంటి అసౌకర్యములు కలుగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం కొత్తగా నియమింపబడిన ధర్మకర్తలను అభిమానులు పూలమాలలతో, శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ముంచెత్తారు. అలాగే దేవీ నవరాత్రులు మరియు భక్తులు రద్దీగా ఉన్న సందర్భాలలో ట్రాఫిక్ నియంత్రణలో ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేసిన మట్వాడ సి.ఐ గోపిని అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, 11వ డివిజన్ కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మీ సురేందర్, ఇవి శ్రీనివాస్, దేవాలయ అర్చకులు, సిబ్బంది, వందలాది మంది భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి:** బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చక్రు తండ గ్రామంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాదావత్ బిచ్చా, పులిసింగ్, యాకన్న, జిన్నయ్య, హరిచంద్రు, శాంతమ్మ, మండల కేంద్రానికి చెందిన రాకేష్ తల్లి కొమురమ్మ ఇటీవల మృతిచెందగా, ఫీల్డ్ అసిస్టెంట్ ఐత ఉమ అనారోగ్యంతో బాధపడుతుండగా బాధిత కుటుంబాలను శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మాజీ ఎంపిపిఅనిమిరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి కుమార్‌గౌడ్, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## 27న హైదరాబాద్‌లో ధర్నా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** సిఐటియుపిలుపు మేరకు ఈనెల 27న హైదరాబాద్ పంచాయితి రాజ్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పాలకుర్తి, కొడకండ్ల మండలాల గ్రామ పంచాయితి కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 27న ఛలో పంచాయితి రాజ్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ఆ సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలలో మంచి మొక్కలు పెంచాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామాల్లో ప్రభుత్వం నర్సరీల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నదని ఈ నర్సరీలలో మొక్కల పెంపక నిర్వాహకులు వాటి బాధ్యులు ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని నామమాత్రపు మొక్కలను పెంచకూడదని జిల్లా పంచాయతీ అధికారిని కల్పన అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నెక్కొండ, పనికర, గ్రామాల్లోని నర్సరీలను ఆమె పరిశీలించి సంబంధిత సిబ్బందికి గ్రామ కార్యదర్శులకు పలు సలహాలు సూచనలు చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కుబడిగా మొక్కలను పెంచకూడదని, మానవాళికి ఉపయోగపడే ఆక్సిజన్ అందించే మొక్కలు పండ్ల మొక్కలు పూల మొక్కలు తదితర ఉపయోగపడే మొక్కలను పెంచాలని ఆమె అన్నారు. డిపిఓ వెంట ఎంపీఓ దయాకర్, పనికర గ్రామ కార్యదర్శి నరేష్, నెక్కొండ పంచాయతికార్యదర్శితదితరులు ఉన్నారు.

## ఆచారాలను మార్చాలని చూస్తే ఊరుకునేది లేదు

### బిజెపి నాయకుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పరిగెత్తిన ఆలయ ఇఒ

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయ విశిష్టతను, ప్రజల విశ్వాసం, ఆచార వ్యవహారాలపై తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ, వందల సంవత్సరాల చరిత్ర గల భద్రకాళీ అమ్మవారి ఆలయంలో లేని ఆచారం తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రభుత్వం బంగారు బోణం కార్యక్రమం చేపట్టాలని చూస్తే ఊరుకునేది లేదు అని, నాయకుల తాన అంటే తందాన అంటున్న అధికారులు జాగ్రత్తగా ఉండాలని, ఈరోజు ఈ పార్టీ రేపు ఇంకో పార్టీ అధికారంలో ఉంటుంది అని ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు ఆలయ సంప్రదాయాలను, నియమాలను మార్చాలని చూస్తే ఖబడ్దార్ అని బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిజెపి నేతల బృందం ఓరుగల్లు శ్రీ భద్రకాళీ అమ్మవారినీ దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ బంగారు బోణం నిర్ణయంని తీవ్రంగా ఖండించడం జరిగింది. రావు పద్మ మాట్లాడుతు స్వయంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భద్రకాళీ అమ్మవారిని దర్శించు



కున్న సమయంలో కూడా ఆలయ ఆచార వ్యవహారాలను అనుసరించి పూజలు చేశారు తప్పితే దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాదిరి ఆలయ సంప్రదాయాలను, ఆచారాలను మార్చాలని చూడలేదు అని ఇంకోసారి భద్రకాళీ అమ్మవారి సంప్రదాయాలను, వ్యవహారాలను, అక్షరాలను, మార్చాలని చూస్తే ఊరుకునేది లేదు. బంగారు బోణం కార్యక్రమం వాయిదాకాదు పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన రావుల

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంతో పాటు పలు గిరిజన గ్రామాలలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు పనులు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన మంజూరు పాత్రాలను అందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ అశోక్ హరీష్ రెడ్డిలో మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వారిదే కత్తిన పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరును ఎవరు ఆపలేరని కొన్ని శక్తులు గ్రామాల్లో విషపూరితమైన ప్రచారం చేస్తున్నాయని ఇది ప్రజలు నమ్మకూడదని మనందరికీ అండగా నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి ఉన్నారని ఇది అందరూ గమనించాలని వారు అన్నారు.



కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ , ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్ నర్సంపేట న్యాయస్థానం ఎజిపి బండి శివకుమార్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసి, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం కావాలి

### జిల్లా ఎస్‌పిపరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** విదుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం కావాలని,పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్ నిర్వహిస్తున్నామని,ఉత్తమ ప్రతిభ ఆధారంగా జోనల్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ తెలిపారు. శనివారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు సిబ్బందితో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాదించాలని అదే విధంగా న్యాయ నిరూపణ జరగాలంటే సరైన ఆదారాలు నేర దరప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్‌పి అన్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు ,సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

## భూ భారతి సమస్యలు త్వరగా పరిష్కరించాలి:ఆర్‌డిఒ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని గ్రామాలలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిష్కరించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆర్‌డిఒ డిఎస్ వెంకన్న సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలను పరిశీలించి మండలంలో మూడు టీంలుగా విభజించి వాటి సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్న వారిలో లబ్ధిదారులు అర్హులైన వారిని గుర్తించి మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు, ఆర్‌ఐ బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## రూ.6.16కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### ప్రతి పల్లె అభివృద్దే లక్ష్యం:ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** నియోజకవర్గంలోని ప్రతి పల్లె అభివృద్ధి చెందడమే లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఏడునూతల, నర్సింగాపురం, రేగుల, రంగాపురం, కొడకండ్ల, పాకాల, రామవరం, చెరువుముందు తండా, మొండ్రాయి గ్రామాలలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మౌళిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.4.64లకోట్ల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన, సిఆర్ఆర్ నిధుల ద్వారా రూ.1.40కోట్ల వ్యయంతో ఇంకా కొన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయిన్‌లకు శంకుస్థాపన, చెరువుముందు తండాలో పూర్తయిన భవనాన్ని ఆమె ప్రారంభించారు. కొడకండ్లలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన రూ.1.50కోట్ల విలువైన సిసిరోడ్లు, డ్రెయిన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా 30 మంది లబ్ధిదారులకు రూ.12,55,000 విలువైన సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి అహర్నిశలు కొనసాగుతుందన్నారు.బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర పెళ్లిరోజు వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** రాజ్యసభ సభ్యులు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వివాహ వార్షికోత్సవం సందర్భంగా రవిచంద్ర యూత్ వింగ్ ఆధ్వర్యంలో ప్రముఖ దేవస్థానమైన శ్రీ ఓరుగల్లు భద్రకాళి దేవాలయంలో వేద పండితులు నాగరాజ్ శర్మ, అరవింద్ శర్మ ఆధ్వర్యంలో రవిచంద్ర విజయలక్ష్మి గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, యూత్ వింగ్ సభ్యులు, మహేష్, శివాజీ, శ్రవణ్, ఆరెల్లి సుభాష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.